


2లో

అన్నదాత కు అండగ వైయస్ఆర్‌సీపీ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తాటిపర్తి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 07 ఆదివారం సంపుటి : 29 సంచిక : 208

## చంద్రగ్రహణం కారణంగా
# నేడు శ్రీశైలం ఆలయం మూసివేత



అగ్ని న్యూస్,శ్రీశైలం (సెప్టెంబర్ 6): చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7 వ తేదీ మధ్యాహ్నం 1 గంట నుండి 8 వ తేదీ ఉదయం 5 గంటల వరకు శ్రీశైల దేవస్థానం ఆలయ ద్వారాలు మూసి వేయనున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. చంద్రగ్రహణం ఏడవ తేదీ రాత్రి 9 గంటల 56 నిమిషాలకు ప్రారంభమై రాత్రి ఒంటగంట 26 ని .లకు ముగుస్తుందని ఈ గ్రహణం కారణంగా 7వ తేదీ శ్రీ స్వామివారీ స్పర్శ దర్శనం పూర్తిగా నిలుపుదల చేయడం జరిగిందని అదేవిధంగా ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలు పరోక్ష సేవలు శ్రీ స్వామివారి అమ్మవారి కళ్యాణోత్సవం పూర్తిగా నిలుపుదల చేయడం జరిగిందని భక్తులందరికీ అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుందని తెలిపారు. ఇదేవిధంగా సాక్షి గణపతి, హటకేశ్వరం, పాలధార పంచదార శిఖరేశ్వరం మొదలైన పరివార ఆలయాల ద్వారాలను కూడా మూసివేయడం 2లో


## నల్లమల మార్కాపురం జిల్లా కోరుతూ
# సీఎం చంద్రబాబుకు లేఖ



### - 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

(అగ్ని ప్రతినిధి,అమరావతి):జిల్లాల పునర్ విభజనలో నల్లమల మార్కాపురం జిల్లా పేరుతో నూతన జిల్లా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ పంపినట్లు 20 సూత్రాలు పథకం అమలు విభాగం చైర్మన్, బీజేపీ నాయకులు లంకా దినకర్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం లోని తన కార్యాలయంలో మార్కాపురం జిల్లా సాధన సమితి ప్రతినిధులకు ఆ లేఖ 2లో

# బొమ్మలాపురం గండి చెరువు లీకులు...!








(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

నీరు ప్రకృతి ప్రసాదితం. ఆ నీరే ప్రాణాధారం. సర్వప్రాణి కోటికి అదే జీవనాధారం. నీరు సమృద్ధిగా వున్న ప్రాంతానికైనా, లేని ప్రాంతానికైనా మానవ మనుగడ అది అత్యంత అవసరమైనది. క్షామ పీడిత ప్రాంతాలకు చుక్కనీరు కూడా అమృత ప్రాయం. అయితే నిర్లక్ష్యం మాటున జీవనాధారమైన వీటివృధా-రోజులు, వారాలు, నెలల తరబడి నిరంతరంగా కొనసాగుతుంది. ప్రజలు, ప్రజాప్రతినిధులు, సాగునీటి వినియోగదారుల సంఘాలూ చివరకు జలవనరుల శాఖ అదికారులకు ఈ విషయం తెలియనిది కాదు. కారణమేదైనా-సదాశయంతో నిర్మితమైన ఓ నీటి రిజర్వాయరు లో నీరుమాత్రం అడుగంటుతుంది. అంతులేని అవినీతి,అలవిమాలిన నిర్లక్ష్యం మాత్రం పెరిగి పోతుంది. అదే ఇప్పుడు అన్నదాతల ఆవేదన, ఆందోళన, భమాందోళనలకు కారణభూతమవుతుంది. పెద్ద దోర్నాల మండలం పెద్ద బొమ్మలాపురం గ్రామం వద్ద ఊరకొండ - యర్రకొండల మధ్య సహజసిద్ధంగా ఏర్పడిన గండి చెరువు రిజర్వాయరు ఇందుకు సాక్షి భూతంగా నిలుస్తుంది.పశ్చిమ ప్రకాశం పరిధి లోని మార్కాపురం జలవనరుల శాఖ కార్య నిర్వాహక ఇంజనీరు కార్యాలయం పరిధిలో 136 చెరువులు ఉన్నాయి. ఆసియా ఖండం లోనే రెండవ అతిపెద్ద మధ్య తరహా జలాశయ మైన కంభం చెరువు తర్వాత అంతటి ప్రాధాన్యత గల ఏకైక రిజర్వాయరు పెద్ద బొమ్మలాపురం గండి చెరువు రిజర్వాయరు. గత నెల 26,27 తేదీలలో నల్లమల అడవుల్లో కురిసిన భారీ వర్షాలకు ఈ రిజర్వాయరు 48 గంటల్లో నిండి అలుగు పారింది.ఈ రిజర్వాయరు పరిధి లోని పెద్ద బొమ్మలాపురం, తమ్మడపల్లె, గుర్రపుసాల, జమ్మి దోర్నాల, చిన్నగుడిపాడు రైతాంగంలో ఆశలు చిగురించాయి. సుమారు నాలుగేళ్ల పాటు వ్యవసాయ సాగుకు ఢోకా ఉండబోదని రైతన్నలు ఎంతో సంబరపడ్డారు. ఇది ఎంతో సమయం నిలువలేదు. చెరువును కలియ తిరిగిన తర్వాత మూడు బొరియలు - ఆరు లీకులు అన్న చందాన పెద్ద ఎత్తున నీరు వృధాగా పోతున్న తీరు ఆందోళన, ఆవేదన, భయాందోళనలు కల్గిస్తున్నాయి, ఊరకొండకు అనుకుని వున్న బచ్చలకురవ బోడు (చెరువు కట్ట దక్షణ భాగాన) వద్ద వున్న సిమెంటు-కాంక్రీటు లైనింగ్ శిధిలావస్థకు చేరి అడుగుల దూరంలో రంధ్రాలు ఏర్పడ్డాయి. వాటి గుండా చెరువులోని నీరంతా కట్ట అడుగు భాగం నుండి వాగు గా ప్రవహిస్తుంది. ఇది పదుల సంఖ్యలో మోటార్లు ద్వారా వచ్చే నీటి ప్రవాహాన్ని తలపిస్తుంది. 8లో

## అన్నదాత కు అండగ వైయస్ఆర్‌సీపీ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తాటిపర్తి

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (సెప్టెంబర్ 6): వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 9 తేదీన జరిగే అన్నదాత కు అండగా వైఎస్ఆర్సిపి పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే కార్యాలయం ముందు యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు దొండేటి నాగేశ్వర రెడ్డి యర్రగొండపాలెం నియోజక వర్గం ఐటీ విభాగం అధ్యక్షులు దుద్యాల రామకృష్ణా రెడ్డి, ఐ టి విభాగం రాష్ట్ర నాయకులు సదా శివారెడ్డి, బచ్చలకూరి రీహెన్, త్రిపురాంతకం ఐటీ వింగ్అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్ రెడ్డి, పెద్దారవీడు మండలం ఐ టి వి అధ్యక్షులు మూల హర్ష వర్ధన్ రెడ్డి, యర్రగొండపాలెం ఐటీ వింగ్ అధ్యక్షులు కందుల వెంకట సుబ్బారెడ్డి, పెద్ద దోర్నాల ఐటీ వింగ్ అధ్యక్షుడు వెన్న కాశిశ్వర రెడ్డి, పుల్లలచెరువు మండలం ఐటి విభాగం నాయకులు పంతంగి అంజిరెడ్డి పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం కారణంగా నేడు శ్రీశైలం ఆలయం మూసివేత

మొదటి పేజి తరువాయి ...

జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం 5 గంటలకు ఆలయ ద్వారాలను తెరిచి ఆలయ శుద్ధి సంప్రోక్షణ జరిపించిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రాతఃకాల పూజలు నిర్వహించబడతాయని అనంతరం ఏడు గంటల 30 నిమిషాల నుండి శ్రీ స్వామి అమ్మవార్లకు మహా మంగళహారతులను జరిపించడం జరుగుతుందన్నారు.మహా మంగళహారతుల సమయం నుండే అనగా ఉదయం 7 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంటల 15 నిమిషాల వరకు భక్తులందరికీ శ్రీ స్వామివారి అలంకార దర్శనం కల్పించబడుతుందని తెలిపారు. సెప్టెంబర్ 8వ తేదీ నాటికి ఆన్లైన్లో స్వామివారి స్పర్శ దర్శన, విరామ దర్శన టికెట్లు పొందిన భక్తులకు మధ్యాహ్నం 2 గంటల 15 నిమిషాల నుండి సాయంకాలం 4 గంటల వరకు శ్రీ స్వామివారి స్పర్శ దర్శనం కల్పించబడుతుందని తెలిపారు. తిరిగి సాయంకాలం 5:30 నుండి 9 గంటల వరకు అలంకార దర్శనాలు కొనసాగించ బడతాయని, అలాగే ఆన్లైన్ ద్వారా శ్రీ స్వామివారి స్పర్శ దర్శనం, విరామ దర్శనం టికెట్లు పొందిన భక్తులకు రాత్రి 9:00 నుండి స్పర్శ దర్శనాలు కల్పించబడతాయని తెలిపారు.చంద్రగ్రహణం సందర్భంగా సెప్టెంబర్ 7వ తేదీన అన్నపూర్ణ భవనంలో ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే అన్న ప్రసాద వితరణ జరుపబడుతుందని కావున భక్తులు గ్రహణ సందర్భంగా మార్పు చేయబడిన ఆలయ వేళలు అన్నప్రసాద వితరణ సమయంలో గమనించి దేవస్థానానికి సహకరించవలసిందిగా కోరారు.

## నల్లమల మార్కాపురం జిల్లా కోరుతూ సీఎం చంద్రబాబుకు లేఖ

మొదటి పేజి తరువాయి ...

చూపుతూ పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధిపై చర్చించారు. ప్రకాశం జిల్లాలో ఒంగోలు ప్రాంతానికి చెందిన తాను మార్కాపురం జిల్లా ఏర్పాటు అవసరాన్ని బలంగా కోరుతున్నట్లు లంకా దినకర్ తెలిపారు. నూతన మార్కాపురం జిల్లాలో నల్లమల అడవులు, కంభం చెరువు, త్రిపురాంతకం దేవాలయం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు. సమితి ప్రతినిధులు న్యాయవాది చెన్ను శివప్రసాద రావు, జీవీ రమణా రావు, కాటమాల చెన్నకేశవులు,మన్నెపల్లి వెంకటేశ్వర్లు, సామాజిక ఉద్యమ నాయకులు వేల్పూరి శ్రీనివాసరావు, గిద్ద శ్రీనివాస నాయుడు లు దినకర్ ను కలిసిన వారిలో ఉన్నారు.




# భారీ నాగుపాము కలకలం




చాకచక్యంగా బంధించిన అటవీ శాఖ అధికారులు

అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్6): పట్టణంలోని నరసింహస్వామి మెట్ల వీధిలో భారీ నాగుపాము ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది.ఓ నివాసంలోని మెట్ల సమీపంలో ఏడు అడుగుల భారీ నాగుపాము కనిపించడంతో ఇంటి యజమాని భయభ్రాంతులకు గురై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాడు. వెంటనే అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని నాగుపామును చాకచక్యంగా బంధించారు. పామును నల్లమల అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లుగా అటవీశాఖ అధికారులు తెలిపారు. భారీ నాగుపామును బంధించడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పాములు కనిపిస్తే చంపకుండా సమాచారం ఇవ్వాలని అటవీశాఖ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గురువుకు చిరు సన్మానం చేసిన శిష్యులు



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్6): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులకు విద్యార్థులు సన్మానం నిర్వహించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా గురువు సుధాకర్ కు శిష్యులైన ఉత్తమ్ కుమార్,పోలిరెడ్డి,జాబిర్ లు చిరు సన్మానం చేయడం జరిగింది. చదువు చెప్పి విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులు అవడంలో ముఖ్య పాత్ర పోషించిన మా గురువుకు చిరు సన్మానం చేయడం తమకు సంతోషాన్ని కలిగించిందని వారు ఆనందాన్ని వెలిబుచ్చారు.



## ఎమ్మెల్యే కందులను కలిసిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్6): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా సయ్యద్ సాదిక్ శనివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలుతెలియజేసినారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి స్వీట్ తినిపించి అభినందించారు.

## మిషన్ శక్తి ప్రత్యేక అవగాహన కార్యక్రమం




అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్6): జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారిణి ఎస్ సువర్ణ ఆధ్వర్యంలో 10 రోజులపాటు స్త్రీలపై జరిగే అఘాయిత్యాల మీద మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమంపై ప్రత్యేకమైన అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములకోట జడ్పీ హైస్కూల్ నందు బాలికలతో గ్రామస్తులైన మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ యం. పద్మావతి, సఖి ఓ ఎస్ సి లీగల్ కౌన్సిలర్ స్పందన సూపర్వైజర్‌పి అరుణకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బేస్తవారిపేట ఎస్సై




అగ్నిన్యూస్,బేస్తవారిపేట(సెప్టెంబర్6): బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఓ స్కూటీ మరొక ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొన్నాయిఈ ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఎస్సై రవీంద్రారెడ్డి వెంటనే స్పందించి పోలీస్ వాహనంలో ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు అయిన వ్యక్తిని సకాలంలో హాస్పటల్ కి తరలించిన ఎస్సై రవీంద్రారెడ్డిని పలువురు అభినందించారు.

## డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ ను తనిఖీ చేసిన ఎంపిడిఓ



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్6): మండలం దరిమడుగు గ్రామపంచాయతీ నందు ఐ వి ఆర్ ఎస్ గ్రామ పంచాయతీలో భాగంగా డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి . శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. అలాగే అక్కడ పని చేస్తున్నటువంటి పారిశుద్ధ్య సిబ్బందికి నాడేప్ పిట్స్ లేని కారణంగా కచ్చా నాడేప్ పిట్స్ ని ఏర్పాటు చేసుకొని అందులో తడి చెత్త 60 రోజులు ఉంచి ఆ తర్వాత అందులో నుండి వర్మీ తొట్లకు తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. సిబ్బందికి విధుల యందు నిర్లక్ష్యం పనికిరాదని దిశా నిర్దేశం చేసి ఉన్నారు. అలాగే ప్రతి పారిశుద్ధ సిబ్బంది నెలకి మూడు టన్నులు తడి చెత్త సేకరించవలసిందిగా ఆదేశించి ఉన్నారు. అలాగే పారిశుధ్య సిబ్బందికి జీతాలు చెల్లించవలసిందిగా పంచాయతీ కార్యదర్శి వారికి ఆదేశించి ఉన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం చుట్టూ క్రీపర్ ప్లాంట్స్ నాటించవలసిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు విజయలక్ష్మి, ఆకుల.హర్ష, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మంజీరా, గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాలరెడ్డి, జవ్వాజి మల్లికార్జున్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, మార్కాపురం నియోజకవర్గ రిసోర్స్ పర్సన్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వెళ్లొస్తా...మళ్లీ ఏడాది తర్వాత వస్తా....!



– ఘనంగా వినాయకుడి నిమజ్జనం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్6): పట్టణంలోని స్థానిక మార్కాపురం రోడ్డులో ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామివారి నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. 11 రోజులపాటు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. పదవ రోజున పట్టణంలో భారీగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. 11వ రోజు అయిన శనివారం నిమజ్జన కార్యక్రమానికి స్వామివారిని తరలించారు. ఈ సందర్భంగా స్వామివారి చేతిలో లడ్డును లక్ష రూపాయలకు కొత్త హరిబాబు, కలశాన్ని 90 వేలకు కైపు వెంకటరెడ్డి పుస్తకాలను ఆవుల బాలిరెడ్డి 80 వేలకు స్వామి వారి వద్ద ఉన్న పెన్నును 18 వేలకు చెంగలి నాగయ్య పాడారు.అనంతరం స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.


## అన్నదాతకు అండగా వైసీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



– మండల వైకాపా అధ్యక్షులు పాలిరెడ్డి కృష్ణారెడ్డి

అగ్నిన్యూస్,పెద్దారవీడు(సెప్టెంబర్6): వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రైతులని మోసం చేస్తూ, సరైన సమయంలో యూరియా అందివ్వకుండా రైతులని ఇబ్బందులకి గురిచేస్తున్న తరుణంలో అన్నదాతకు అండగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ నెల 9 వ తేదీన యర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ధర్నాకి పిలుపునిచ్చింది. కావున పెద్దారవీడు మండలం లో ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున మార్కాపురం లో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దారవీడు మండల అధ్యక్షులు పాలిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.

## పదవీ అంటే అలంకరణ కాదు.. బాధ్యత



–సొసైటీ సహకార సంఘాల ద్వారా రైతులకు మేలు చేయాలి
–ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్6): పదవీ అంటే అలంకరణ కాదు బాధ్యత అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం రాచర్ల మండలం రామాపురం సొసైటీ బ్యాంకు చైర్మన్,సొసైటీ సభ్యుల పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా గ్రామ నాయకులు పూలమాల శాలువాలతో ఘన స్వాగతం పలుకుతూ సహకార సంఘ బ్యాంకు వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం రామాపురం సొసైటీ బ్యాంక్ చైర్మన్ గా భవనం పుల్లారెడ్డి, మెంబర్లుగా మధిరె ఈశ్వర్ రెడ్డి, బోగోలు నారాయణలు తమ పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పూలమాల శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామని, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని నియోజకవర్గంలోని పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేలా తెలియజేశానన్నారు. అందులో భాగంగానే గుడిమెట్ల పంచాయతీ, ఇతర ప్రాంతాల్లో రైతుల వద్ద పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన చైర్మన్, త్రిమెన్ కమిటీ సభ్యులు గ్రామాల్లోని రైతులకు ప్రభుత్వం కల్పించే అవకాశాలనువివరించి వారికి మేలు చేయాలని సూచించారు. గతంలో రైతుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి, మోటార్లకు మీటర్లు బిగించాడని, ఎరువుల ధరలు 100 శాతం పెంచాడని, గత ఐదేళ్లలో రైతులకు పంట నష్టపరిహారం ఒక్కరికైనా అందించాడా అని ప్రశ్నించారు.శనివారం కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుంటే వైసీపీ పాలకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ మొసలి కన్నీరు కార్చటం విడ్డూరమన్నారు.నియోజక వర్గంలో ఎటువంటి యూరియా కొరత లేదని, రైతులకు అవసరమైన యూరియా కూటమి ప్రభుత్వం సంవృద్ధిగా అందిస్తుందన్నారు. ఎక్కడైనా యూరియా అక్రమ నిల్వలు ఉంచితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.కులం కార్డుతో ఎన్నికల ముందు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారిని నమ్మి అభివృద్ధి చేసే నాయకులను దూరం చేసుకోవద్దని, ప్రజలకు మేలు చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆదరించి గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సహకారం అందించాలన్నారు.

## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్6): మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి భాయ్ షణ్ముఖ ట్రేడర్స్ లోని ఎరువులను తనిఖీ చేయడం జరిగింది. ఓ ఫామ్ లేనందున 10-26-26 రకం ఎరువును 89 బ్యాగులు 1,60,200 రూపాయల విలువగల ఎరువుల అమ్మకాలను నిలిపివేయడం జరిగినది.

# సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులే



(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులేనని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో జిల్లా విద్యాధికారి ఏ.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి గురు పూజోత్సవములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇతర అతిథులుగా పాల్గొన్న సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిఆర్ఓ బి.చిన ఓబులేసులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి  పూలమాలవేసి వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన భావిపౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఉపాధ్యాయునిగా, ఉప రాష్ట్రపతిగా,హౌరాష్ట్రపతిగా పని చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటున్నామన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎమ్మెల్యేవిజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజ గతిని మార్చేందుకు విద్యే సరైన ఆయుధమన్నారు. గొప్ప మేధావిగా అంబేద్కర్ ఎదగడంలోనూ, గొప్ప పోరాట యోధునిగా అలెగ్జాండర్ నిలవడంలోనూ వారి గురువుల పాత్ర ఎంతోఉందన్నారు. తన తండ్రి బి.ఎన్. దానం కూడా లెక్చరర్ గా పనిచేశారని ఆయన చెప్పారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు గురువు మాటే వేదవాక్కు అని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయ వృత్తి నుంచే తాను వచ్చానని, తనలో స్ఫూర్తి నింపేలా ఇప్పటికీ తన చాంబరులో సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటో ఉందన్నారు. విద్యార్థులకు మంచి భోజనము, పుస్తకాలు, యూనిఫారంలను ప్రభుత్వం అందిస్తున్నదని, మంచి బోధనపై ఉపాధ్యాయులు కూడా మరింతదృష్టి సారించాలని ఆమె సూచించారు. దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వికాసం వెనుక గురువు ఉంటారని అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్లో రూ.30 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని చెప్పారు. డిఆర్ఓ మాట్లాడుతూ నవోదయ పాఠశాలలో తాను కూడా ఉపాధ్యాయునిగా పనిచేశానని చెప్పారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ఉన్నతి ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుందన్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న గురువులను గౌరవించుకోవడం ఎంతో సంతోషకరంఅన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన 53 మంది ఉపాధ్యాయులను అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.




## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్6): చిన్న బస్టాండ్ నుండి ఒంగోలు కు వెళ్లే వాహన దారులకు,ఒంగోలు నుండి దర్శికి  వెళ్ళు వాహనదారులకు మూలకు వున్న ట్రాన్స్ఫార్మర్ వలన ప్రమాదం ఉండడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం వున్నదని కమీషనర్ కే ఎల్ ఎన్ రెడ్డి గమనించి ట్రాన్స్ఫార్మర్ ముందు మూలకు వున్న పాత సిమెంట్ దిమ్మెను తొలగించిండమైనది. అలాగే పాత షెడ్ ను తొలగించి ఎదురుగా వచ్చే వాహనాలు కనపడే లాగ చర్యలు తీసుకోవడం జరిగింది.... ట్రాన్స్ఫార్మర్ కేబుల్ కట్ అయినందువలన ప్రజలకు ప్రమాదకరంగా ఉండడం వలన ప్రమాదాలు జరుగకుండా గ్రీన్ మ్యాట్ తో సేఫ్టీ వాల్ నిర్మించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మత్తోజు సుధాకర్ కు ఘన సన్మానం



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్6):మండలంలోని తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మత్తోజు సుధాకర్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై అవార్డును అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మార్కాపురం పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు ఆకుమళ్ళ రాము, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకుడు వద్రంగి కడియాల వెంకటేశ్వర్లు కలిసి ఆయనను దుస్తులుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తోజు సుధాకర్ పనిచేసిన మారుమూల గ్రామీణ ప్రాంతాలలో అట్టడుగున ఉన్న వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, వారి తల్లిదండ్రులకు చదువు ప్రాధాన్యతను వివరించి అవగాహన కలిగించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అంతేకాకుండా, బాల్యవివాహాల నిరోధం, బాల కార్మికుల నిర్మూలనలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు. అతని నిరంతర శ్రమ, సమాజంపై ఉన్న దృక్పథం, విద్యా రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా వచ్చిన ఈ అవార్డు, విద్యావేత్తలకు ప్రేరణనిచ్చేలా ఉందన్నారు. మత్తోజు సుధాకర్ కు వారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# అన్నదాతకు అండగా వైసీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మార్కాపురం వైసిపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**




అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్6): వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం రైతులని మోసం చేస్తూ, సరైన సమయంలో యూరియా అందివ్వకుండా రైతులని ఇబ్బందులకి గురిచేస్తున్న తరుణంలో అన్నదాతకు అండగా మార్కాపురం వైసిపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ నెల 9 వ తేదీన స్థానిక ఆర్డీఓ కార్యాలయం లో రైతులతో కలిసి వినతి పత్రం అందించే కార్యక్రమానికి పిలుపు నిచ్చారు. కావున మార్కాపురం పట్టణ, మండల ప్రజాప్రతినిధులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున మార్కాపురంలో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నా రాంబాబు కోరారు.








# బొమ్మలాపురం గండి చెరువు లీకులు...!

**మొదటి పేజి తరువాయి ...**

గతంలో స్వల్పంగా వుండి నిర్లక్ష్యానికి గురైంది. చెరువు నిండి అలుగు పారుతున్నందున నీటి ఉధృతి అధికమవడంతో ఈ లీకేజీ లలో భారీ పరిమాణంలో నీరు బయటికి పోతుంది. చేరువుకట్ట దక్షిణ భాగంలో అడగున సుమారు ఒక ఫర్లాంగు పొడవున లీకేజీలతో జవుకెత్తింది. ఈ లీకేజీలను, జవురును యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టకపోతే చెరువు కట్ట ఉనికికే ప్రమాదం వాటిల్లుతుంది.చెరువు లోపల వైపు ఉన్న రివిటింగు, కాంక్రీటు లైనింగ్ పొడవున అడుగుల మేర బొరియలు సృష్టంగా దర్శనమిస్తున్నాయి. పెద్ద పెద్ద నెర్రెల సందుల నుండి నీరు చొచ్చుకొని వస్తుంది. ఇదే తీరు కొనసాగి నట్లయితే కట్ట గుంతలు పెద్దవై గండి పడే ప్రమాదం పొంచివుంది. ఇదే పరిస్థితి తూము వద్ద కూడా ఏర్పడింది. షట్టరు వేసినా నీరు కాలువ కట్టి ప్రవహిస్తుంది.ఇప్పటికైనా నీటి పారుదల శాఖ యంత్రాంగం తక్షణమే స్పందించి గండి చెరువు, రిజర్వాయరు ను సందర్శించి పరిస్థితులని అధ్యయనం చేసి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని రైతాంగం పెద్ద యెత్తున మొర పెట్టుకుంటుంది.చెరువు శంకుస్థాపన : 1971లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ భారీ నీటి పారుదల శాఖామంత్రి శీలం సిద్ధారెడ్డి, మధ్యతరహా నీటి శాఖ మంత్రి యడ్లపాటి వెంకట్రావు, చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి కందుల ఓబులరెడ్డి, పెద్ద బొమ్మలాపురం గండి చెరువు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రు.60 లక్షలతో నిర్మాణం : సుమారు 2500 ఎకరాల విస్తీర్ణం, గండి చెరువు రిజర్వాయరు నిర్మాణ వ్యయం 60 లక్షల రూపాయలు. ఇందులో సుమారు వంద అడుగుల ఎత్తు, 640 మీటర్ల పొడవు చెరువు కట్ట, రెండు కొండల మధ్య నిర్మించబడింది. ఒక వంద అడుగుల అలుగు కాంక్రీటు పనులు. ఇందుకు 20 లక్షల వ్యయంతో తమ్మడపల్లి ,గుర్రపుసాల, జమ్మదోర్నాల-అమాని గుడిపాడు, బొమ్మలాపురం వెన్నా పాపిరెడ్డి చెరువుకు సంబంధించిన మూడు సప్లై చానెల్ల తో ఆయా గ్రామాలకు 4500 ఎకరాల ఆయకట్టు.నీటివనరులు : నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం వెళ్లే మార్గం లోని చినారుట్ల నుండి ప్రవహించే వర్షపు నీరు, ఆంజనేయస్వామి దేవాలయం ప్రక్కగా చింతల - మర్రిపాలెం గిరిజన గూడేల మధ్య ఉన్న పుల్లమ్మ బావి వద్ద కలిసే రాళ్లవాగు గుండా పెద్ద యెత్తున వర్షపు నీరు ఈ రిజర్వాయకు చేరుతుంది. దీనికి సమాంతరంగా ఆత్మకూరు మార్గంలో ఉన్న రోళ్లపెంట -పెద్ద చామ దట్టమైన అటవీ ప్రాంతం గుండా వచ్చే మరొక వాగు కూడా యిందులో కలుస్తుంది.రిజర్వాయరు వీటి సామర్థ్యం : గరిష్ట వరద ప్రవాహం సుమారు 22,200 క్యూసెక్కులు. ట్యాంకు సామర్థ్యం 12.3000 ఎంసిఎఫ్టీ. ప్రస్తుతం మునిగిపోయే విస్తీర్ణం 170 ఎకరాలు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)